# సమ్మతింపజేయుట

పేతురు యూదా ప్రజలకు బోధించిన తరువాత (అపొ. 2:14-36), వారి హృదయాలను తాకి (అపొ. 2:37) రక్షింపబడుటకు ఏమి చేయాలో వారికి తెలిపిన తరువాత (అపొ. 2:38), వాక్యానికి విధేయులగునట్లుగా వారిని సమ్మతింపజేయజూచాడు (అపొ. 2:40). జనులను క్రీస్తు వద్దకు నడిపించడానికి, క్రీస్తు యొక్క చిత్తానికి వారు లోబడునట్లు చూడడం చాలా ముఖ్యం.

సమ్మతింపజేయడంలో, తన మనస్సులో దేవుని వాక్యానికి సరియైన విధేయత కనుపరచేలా ఒక వ్యక్తికి సహాయపడాలి. మన యిష్టానికి లోబడేలా ఒక వ్యక్తిని బలవంతం చేసేలాటి ప్రయాస చేయకూడదు.

సత్యానికి లోబడాలని వెదుకకముందు నేర్చుకుంటున్నవాడు సత్యాన్ని సరిగా గ్రహించాడనే నిశ్చయం ఉపాధ్యాయునికి ఉండాలి. విధేయ, అవిధేయతల యొక్క పరిణామాలు ఏమైయుంటాయో నేర్చుకునేవాడు గుర్తెరిగి ఉండాలి.

నేర్చుకునేవాడు ఈ సంగతులను గ్రహించినట్లయితే, అప్పుడు ఉపాధ్యాయుడు వెంటనే లోబడవలసిన ప్రాముఖ్యతను సూచింపవలసి ఉంటుంది. సువార్తకు లోబడుటకు అప్పటికంటే, అంటే ప్రస్తుత సమయం కంటే శ్రేష్ఠమైన సమయాన్ని గూర్చి ఆలోచించ వలసిందిగా ఉపాధ్యాయుడు విద్యార్థిని అడుగవచ్చు. ఈ క్రింది అనుకూలతలు అందులో చేర్చబడవచ్చు:

1. నీవు ఆయనకు లోబడినట్లయితే, దేవుడు నీ జీవితంలో పని చేస్తాడు.

2. తన బిడ్డగా నిన్ను గుర్తించి, క్రైస్తవ జీవితం జీవించుటలో సహాయపడుటకు గాను, దేవుడు తన ఆత్మను నీకు అనుగ్రహించును (గలతీ. 4:6; ఎఫెసీ. 3:16).

3. ప్రేమగల దేవుని కుటుంబంలో నీవును ఒక భాగంగా ఉంటావు.

4. నిన్ను ప్రేమించే ప్రతివాడు, నీవు విధేయుడవైనందుకు ఆనందిస్తాడు. దేవుడు ఆనందిస్తాడు, క్రీస్తు ప్రభువు ఆనందిస్తాడు, పరిశుద్ధాత్మ ఆనందిస్తాడు, దేవదూతలు ఆనందిస్తారు, క్రైస్తవులు ఆనందిస్తారు, నీకు నీవే ఆనందిస్తావ్ (అపొ. 8:39).

5. నీ పాపం విషయమైన చింతను మానుకుంటావు. నీ పాపములను జయించడానికి శక్తిని పొందుతావు.

6. క్రైస్తవ జీవితం జీవించడానికి తోటి క్రైస్తవులు నీకు సహాయపడతారు. నీ జీవితం ద్వారాను ఉపదేశం ద్వారాను నీవు యితరులకు సహాయం చేయగలవు.

7. ఈ జీవితం అనిశ్చయమైనది. ప్రస్తుతాన్ని గూర్చి మాత్రమే నీవు నిశ్చయత కలిగియుండగలవు.

8. బహుమానాన్ని అనుభవించడానికి నిత్యత్వం బహు దీర్ఘమైనది, కాని శిక్షింపబడ డానికి కూడా అది అంత దీర్ఘకాలమే.

9. ప్రభువైన యేసు ఏ సమయమందైనా తిరిగి రావచ్చు. అన్నివేళలా మనం సిద్ధంగా ఉండాలి (మత్తయి 24:42-46).

10. లోబడడానికి తడవు చేయడంలో పొందబోయేది ఏమీ లేదు, వేచి ఉన్నంతలోనే సమస్తాన్ని పోగొట్టుకోవచ్చు.

11. లోకం నీ వద్దనుండి తీసివేయలేని అంతరంగపు శాంతి నీవు కలిగి యుండవచ్చు.

12. దేవునితో సన్నిహితంగా నడిచే భాగ్యాన్ని నీవు పొందవచ్చు.

ఈ పన్నెండు మేళ్లను నీవు వానికి సూచించినా, నేర్చుకునేవాడు ప్రతిక్రియ చేయనట్లయితే, అతడు వేచి ఉండాలనుకునేందుకు కారణమేమో కనుక్కో. సువార్తకు లోబడడానికి ప్రస్తుతం కంటే మేలైన సమయం యింకేదైనా ఉందేమో ఉపాధ్యాయుడు అడుగవచ్చు. అతడు చెప్పిన అవరోధాలను నెమ్మదిగా డీల్ చేయ్. అతడు యింకా వేచియుండగోరితే, తన విధేయతకు ఏదైనా సమయం నియమిస్తాడేమో అడుగు. అతడు విధేయత చూపాలని నీవెందుకు కోరుతున్నావో అతనికి వివరించు. కృపగల ప్రేమకు, కనికరమునకు, దయగల దేవునికేగాని, విధేయత నీకు అవసరం లేదని అతనికి తెలియజేయి.

నీవును, యింకా యితరులును తనకొరకు ప్రార్థించడానికి యిష్టపడతాడేమో అతన్ని అడుగు. నీవు అతన్ని ప్రేమిస్తున్నట్టున్నూ, పరలోకమందున్న దేవునితో తనతోకూడ నిత్యత్వం పంచుకొనడానికి నీవు యిష్టపడుతున్నట్టున్నూ అతడు తెలిసికొనేలా నిశ్చయం చేసికో. సువార్తకు విధేయత చూపుటలో అతడు యింకా తడవు చేయబూనుకొంటే, అతనితో మరో పఠనం ఏర్పాటు చేసికో.